GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- మార్చి 19-2026 పేజీలు : 3

## రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదు




**- రాజ్యసభలో ప్రధాని మోదీ**

**టి మీడియా, మార్చి 18, ఢిల్లీ బ్యూరో** : రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు.సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు. కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లోనే పార్టీలకతీతంగా అందరిలో పరస్పర గౌరవ భావం ఏర్పడుతుంది. తమ పదవీ కాలం ముగిసి సభను వీడుతున్న సభ్యులకు నేను ఒక్కటి చెప్పాలనుకుంటున్నా. రాజకీయాల్లో ఎప్పుడు ముగింపు ఉండదు. మీ అనుభవాలు, మీ సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది."

**కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన**

హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల

మిగతా 3లో



## అర్ధరాత్రి అగ్నిప్రమాదం

**- 8మంది సజీవదహనం**

**- గ్యాస్ సిలిండర్లే తీవ్రతకు కారణం**

**టి మీడియా, మార్చి 18,ఇండోర్ :** మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని ఓ ఇంట్లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇంట్లోని 8 మంది కుటుంబ సభ్యులు సజీవదహనమయ్యారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఎలక్ట్రిక్ కారు చార్జింగ్ సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత గ్యాస్ సిలిండర్ పేలడంతో విపరీత నష్టం కలిగిందని తెలుస్తోంది. మరోవైపు ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.బ్రజేశ్వరి అనెక్స్ కాలనీలో ఉన్న ఓ భవనంలో బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల వారు వెంటనే సహాయక చర్యలను ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పాటు బకెట్లతో నీటిని తీసుకొచ్చి మంటలను ఆర్పేందుకు యత్నించారు. అయితే అప్పటికే తీవ్ర నష్టం వాటిల్లింది. ఇంట్లోని గ్యాస్ సిలిండర్లు సైతం పేలడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. ఈ ఘటనలో భవనంతో పాటు అందులోని ఫర్నిచర్, ఇంటి ఆవరణలో నిలిపి ఉంచిన కార్లు, బైక్‌లు కూడా దగ్ధమయ్యాయి. భవనం ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సైతం పేలిపోవడంతో అక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**సిలిండర్లు పేలడం మేం చూశాం**

ప్రాథమిక విచారణ ప్రకారం, ఇంటి వద్ద ఒక ఎలక్ట్రిక్ కార్ చార్జింగ్ సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ప్రారంభమైనట్లుగా పోలీస్ కమిషనర్ సంతోష్ సింగ్ తెలిపారు. అవి క్రమంగా భవనానికి వ్యాపించాయని చెప్పారు. ఇంట్లో 10కి పైగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని, వాటిలో కొన్ని పేలిపోయాయని పేర్కొన్నారు. దీంతో పరిస్థితి మరింత భయానకంగా మారిందని పేర్కొన్నారు. ఈ పేలుడు కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశమే లేకుండా పోయిందని అన్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి 4:30 గంటల మధ్య సిలిండర్లు పేలడాన్ని కూడా తాము చూసినట్లు చెప్పారు. పొరుగు భవనం నుంచి పోలీసులు ఇంటిపై అంతస్తుకు చేరుకుని ముగ్గురిని రక్షించినట్లు తెలిపారు. ఈ ఇల్లు పాలిమర్ వ్యాపారం చేసే మనోజ్ పుగాలియాకు చెందినదిగా చెప్పారు. ఇంట్లో మండే స్వభావం గల కొన్ని రసాయనాలు కూడా ఉన్నట్లు తెలిపారు.

**ఘటన సమయంలో ఇంట్లో వేడుక**

అయితే ఘటన జరిగిన సమయంలో ఆ ఇంట్లో ఓ కార్యక్రమం జరుగుతున్నట్లుగా సమాచారం. ఈ సమయంలో ఇంట్లో సుమారు 10 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. పోలీసులతో కలిసి కలెక్టర్ శివమ్ వర్మ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

**అసెంబ్లీలో**

**-మూసీ ప్రాజెక్టుపై వాదోపవాదాలు**

**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్ బ్యూరో** : మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టుపై ఇవాళ శాసనసభలో వాడీవేడి చర్చ జరిగింది. ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని బీఆర్?ఎస్? స్పష్టం చేసింది. ప్రజల జీవితాలు బాగు పరచాలన్న సంకల్పంతో ఒక యజ్ఞం చేపడుతున్నామని ప్రతిపక్షం ప్రతి దానికీ అడ్డుపడడం తగదని ప్రభుత్వం తెలిపింది. బీఆర్?ఎస్? పార్టీ తన వైఖరి మార్చుకోవాలని, సభలో పూర్తి స్థాయి చర్చకు తాము సిద్ధమని ప్రకటించింది. మంత్రి శ్రీధర్?బాబు సమాధానాలపై బీఆర్ఎస్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చర్చ ఆసక్తికరంగా జరిగింది. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాల సమయం చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితర సభ్యులు మాట్లాడారు. బీఆర్?ఎస్? సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు మూసీ ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని, రూ. 6 వేల కోట్ల నుంచి రూ. 7 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. సుమారు 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తుది ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు.

**మూసీని మురికికూపం చేసిందే కాంగ్రెస్**

మూసీ ప్రాజెక్టుపై తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా మంత్రులు దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీని మురికికూపంగా మార్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై కేటీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కొంత సంవాదం జరిగింది. మూసీ అభివృద్ధి కాకూడదని ప్రతిపక్షం కోరుకుంటోందని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. మూసీ ప్రజలు మురికికూపంలో బతకాలనే ప్రతిపక్షం కోరిక సరైనది కాదన్నారు.18 నెలలో తయారవుతుందన్న మూసీ డీపీఆర్ రెండు నెలల్లోనే ఎలా తయారైందని మాజీ మంత్రి కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఒకవేళ డీపీఆర్? పూర్తైయి ఉంటే సభ ముందు ప్రవేశపెట్టాలని కోరారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని పేదల ఇళ్లు కూల్చకుండా అభివృద్ధి చేయాలని ఎల్బీనగర్? ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన శ్రీధర్‌బాబు డీపీఆర్ రెండు నెలల్లో పూర్తి కాలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో మెయిన్ హార్ట్ అనే సంస్థకు బాధ్యతలు అప్పగించగా, 2026 ఫిబ్రవరిలో ఆ సంస్థ ప్రభుత్వానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.

**ఆ విషయాలు చెబితే సభలో కూడా ఉండరు**

ఫైవ్ స్టార్ హోటల్?లో కాకుండా మూసీ బాధితుల సమక్షంలో ప్రజెంటేషన్ పెట్టాలని తాము కోరామని, కానీ ప్రభుత్వం బంజారాహిల్స్?లోని తాజ్ కృష్ణ హోటల్?లో నిర్వహించడం వల్ల ఆ కార్యక్రమానికి రాలేదని కేటీఆర్ తెలిపారు. పేదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రేమ వలకబోస్తున్నారని, ఖమ్మం పట్టణంలో వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చారని ఆక్షేపించారు. మూసీ ప్రజలు మురికికూపంలో బతకాలనే ప్రతిపక్షం కోరిక సరైనది కాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆక్షేపించారు. వెలుగుమట్ల అంశంపై చర్చకు సిద్ధమన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని విషయాలు వెలుగులోకి వస్తే గులాబీ నేతలు సభలో కూడా ఉండలేరని ఎద్దేవా చేశారు.శాసనసభలో బీఆర్ఎస్ వైఖరి సరిగ్గా లేదన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తప్పుదోవ పట్టించి, బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. లక్షన్నర కోట్లు అంటూ వారు ప్రచారం చేసినట్లే అందరూ భావిస్తున్నారని మండిపడ్డారు. మూసీ విషయంలో బీఆర్ఎస్?కు చిత్తశుద్ధి లేదని, ప్రజలకు మంచి జరిగేందుకు సహకరించే గుణం వారికి లేదని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌లో మార్పు రావాలని సూచించారు.





# ఫామ్‌హౌసుల్లో 'చీకటి వ్యవహారాలు'

**- నగరం నిద్రపోతున్న వేళ విందు, వినోదాలు**

**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్** : రాజధాని నగరం నిద్రపోతున్న సమయంలో విందులు, వినోదాలు చేసుకునేందుకు ఫామ్?హౌస్?లు వేదికలుగా మారుతున్నాయి. మద్యం, డ్రగ్స్?, విందులతో పాటు ముజ్రా, రేవ్? పార్టీలూ జరుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా ఫామ్?హౌస్?లు ఉన్నాయి. అయితే వాటిలో ఏ ఒక్కదానికీ అనుమతుల్లేవనే విషయం తెలుస్తోంది. వాటిలో సగానికిపైగా మహేశ్వరం జోన్?లోనే ఉన్నాయి. అయితే ఇప్పటికీ ఈ భూములు రెవెన్యూ రికార్డుల్లో పంట పొలాలు, భూములుగానే కొనసాగుతున్నాయి.వీటిని వ్యవసాయేతర భూములుగా (నాలా కన్వర్షన్?) మార్చుకున్న తర్వాత మాత్రమే ఆ భూముల్లో ఫామ్?హౌస్? నిర్మాణాలు వంటివి చేయాలి. అయితే దీనికి విరుద్ధంగా మొయినాబాద్? నుంచి శంకర్?పల్లి వరకు, నార్సింగి నుంచి సాగర్? రింగురోడ్?, అబ్దుల్లాపూర్?మెట్?, ఇబ్రహీంపట్నం, మంచాల, మహేశ్వరం ప్రాంతాల్లో ఫామ్?హౌస్?లు ఉన్నాయి. వాటిలో ఇదివరకు అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నా పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్? అధికారులు పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

**తెల్లవార్లూ నిర్వహణ**

**శంషాబాద్, షాబాద్,** శంకర్‌పల్లి, మొయినాబాద్, ఇబ్రహీంపట్నం, యాచారం, రాజేంద్రనగర్, చేవెళ్ల, జన్వాడ, హయత్‌నగర్, మంచాల, అబ్దుల్లాపూర్?మెట్? మండలాల్లో ఇవి ఎక్కువగా ఉన్నాయి. అయితే వీటిలో రాజకీయ నాయుకులు, ప్రజా ప్రతినిధులు తరచూ వచ్చి అక్కడే సెటిల్?మెంట్లు చేస్తున్నారు. దీంతో వీటిని అనుమతులు లేకున్నా అధికారులూ చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్?, మహబూబ్?నగర్? జిల్లాలకు చెందిన కొందరు నేతలూ వీటికి యజమానులే. వీటిని ఇతరులకు లీజుకు ఇచ్చారు. సొంతంగా పార్టీలు ఏర్పాటు చేసుకున్నప్పుడు లీజుదారులకు ఫోన్? చేసి ఆ రోజు ఎవరికీ కిరాయికి ఇవ్వొద్దంటూ ఆదేశిస్తున్నారు. పార్టీలకు తమ సన్నిహితులు, స్నేహితులను ఆహ్వానిస్తున్నారు. రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజామున నాలుగు వరకు ఈ పార్టీలు కొనసాగుతున్నాయి.

**నిబంధనలు గాలికి**

వ్యవసాయ భూముల్లో ఫామ్?హౌస్?ను కట్టుకోవాలంటే అనేక నిబంధనలు ఉన్నాయి. వీటిని అనుసరించి తొలుత పంట భూములను వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలి. సంబంధిత గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందాలి. 300 మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉంటే హెచ్?ఎండీఏ నుంచి అనుమతి తీసుకోవాలి. అయితే ఇందుకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్మాణాలు జరుపుతున్నారు. మరోవైపు వీటిపై రూ.లక్షల్లో కిరాయి వస్తుంది. దీంతో వ్యవసాయ భూములున్న కొందరు ఈ నిబంధనలను పట్టించుకోకుండా వాటిలోనే నిర్మాణాలు చేస్తున్నారు. అధికారులకు ఈ విషయం తెలిసినా, చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తాఖీదులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు.






## కిమ్ క్లీన్ స్వీప్ ఉత్తర కొరియా

**- 99.93 శాతం ఓట్లతో విక్టరీ**

**టి మీడియా, మార్చి 18, ఢిల్లీ బ్యూరో** : ఉత్తర కొరియా పార్లమెంటరీ ఎన్నికల్లో ఆ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ తిరుగులేని మెజారిటీతో గెలిచారు. ఆయన సారథ్యంలోని వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా, దాని మిత్రపక్షాలు మార్చి 15న జరిగిన ఎన్నికల్లో అన్ని సీట్లలోనూ ఏకంగా 99.93 శాతం ఓట్లను సాధించాయి. ఈ ఎన్నికల్లో అత్యధికంగా 99.99 శాతం పోలింగ్ నమోదైంది. ఈ పార్టీలకు చెందిన 687 మంది ఉత్తర కొరియా సుప్రీం పీపుల్స్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఉత్తర కొరియా 15వ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాల సమాచారంతో ఈమేరకు ఆ దేశ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈనేపథ్యంలో తదుపరిగా నూతన సభ్యులతో సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ సమావేశమై, దేశ నాయకత్వాన్ని ఎన్నుకునే అంశంపై, రాజ్యాంగంలో కీలక సవరణలపై చర్చించనుంది.













# ఒక్కో రైతుకు 25 వేల బోనస్

**-సన్న ధాన్యం రైతుకు క్వింటాకు రూ.500**

**మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు**

**-అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్:** రైతు భరోసా కాకుండా ఒక్కో రైతుకు వరి ధాన్యం బోనస్ పేరిట రూ.25,000 అందుతుందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. రైతుల శ్రమను గుర్తించి సన్నధాన్యం పండించినవారికి క్వింటాకు రూ.500 చొప్పున బోన స్ ఖాతాలో వేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్లు వారి ఖాతాలో జమచేశామన్నారు.వడ్డీ లేని రుణాల కింద స్వయం సహాయక సంఘా ల మహిళలకు ఏటా రూ.20 వేల కోట్లకుపైగా వారి ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వడ్డీలేని రుణాల కింద రూ.57 వేల కోట్లను మహిళల ఖాతాలో జమచేశామని చెప్పారు. మంగళవారం అసెంబ్లీలో కేటీఆర్‌కు కౌంటర్ ఇస్తూ భట్టి విక్రమార్క మాట్లాడారు. మహిళలు బాగుపడితే కుటుంబం మొత్తం బాగుపడుతుంది తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు.బీఆర్ఎస్ నేతలకు మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. ప్రతి సందర్భంలో కేటీఆర్ మహిళల మనసు గాయపరుస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ మహిళల గురించి జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలని హితవుపలికారు. కేటీఆర్ దారి తప్పి మా ట్లాడుతున్నారనిపిస్తున్నదని, మహిళల అభివృద్ధి గురించి వారికి శ్రద్ధ ఉంటే వారి క్యాబి నెట్‌లో మహిళలకు అవకాశం కల్పించేవారన్నారు.కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లా డుతున్నారని, వడ్డీ లేని రుణాలు చెక్కులు చెల్లించుకుంటూ పోతున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, మీరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకు పోతూనే ఉంటామన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళలను మహా రాణులుగా గౌరవిస్తుందని, వారు రాష్ట్రంలో ఎక్క డి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు.ఆడబిడ్డల పక్షాన బస్సు చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి క్రమం తప్పకుండా ప్రతినెలా చెల్లిస్తుందని వివరించారు. అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు, మేకలను ఎక్కడ కట్టేయాలి అంటూ తాము డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తామని పదేళ్లపాటు మాటలు చెప్పారని, బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి ప్రజలు చూసి చూసి కళ్లు కాయలు కాశాయి కానీ ఇల్లు మాత్రం రాలేదన్నారు.కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసి నిర్మాణం ప్రా రంభించామని, మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఒకేసారి రూ. 22,500 కోట్లు మంజూ రు చేశామని, దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజా ప్రభుత్వం అమలు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. కానీ బీఆర్ఎస్ నేతలు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ కూడా వారి పదేళ్ల పాలనలో నెరవేర్చలేదని భట్టి అన్నారు.

## సామాజిక న్యాయం దిశగాక అడుగులు

**- నవ చైతన్య సొసైటీ అధ్యక్షులు భాస్కర్**



**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో** :సామాజిక విప్లవానికి మార్గదర్శకులు మహాత్మ జ్యోతిరావు పూలే, మహిళా విద్యా ప్రేరకురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ సొసైటీ అధ్యక్షులు పానుగంటి భాస్కర్, అంబేద్కర్ నవ చైతన్య సొసైటీవైస్ ప్రెసిడెంట్ గొర్ల చంద్రకాంత్, జనరల్ సెక్రెటరీ కృష్ణ,ట్రెజరర్ పుల్లయ్య, సలహా దారులు బాలయ్య, వార్డు మెంబర్ అశోక్వాకిటి మహేష్, గౌరవాధ్యక్షులు వాకిటి నిలేందర్, భగవంతు యాదవ్, వాకిటి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి చెంచేటి మహేష్, మనగల రాజశేఖర్ కోశాధికారులు వాకిటి నరేష్, మాదగ్గర చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు మేడముని కుమార్, పల్లె ముని మల్లేష్ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు, సమానత్వం, గౌరవం తీసుకువచ్చిన పూలే దంపతుల ఆశయాలు నేటికీ అత్యంత ప్రాసంగికం. వారి స్ఫూర్తితోనే సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.పూలే దంపతుల ఆలోచనలను గ్రామ స్థాయిలో బలంగా తీసుకెళ్లడం తమ బాధ్యత అని, ఈ విగ్రహాలు కేవలం శిల్పాలు కాకుండా సామాజిక చైతన్యానికి చిహ్నాలుగా నిలవనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, పూలే దంపతుల ఆశయాలను అమలు చేయడంలో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎస్సై భార్య ఆత్మహత్య



**టి మీడియా, మార్చి 18, కరీంనగర్** :టూ టౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇంట్లో విషాద ఘటన జరిగింది. చంద్రశేఖర్ భార్య కరీంనగర్?లోని ఇంటిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది.కరీంనగర్ టూ టౌన్‌లో ఎస్సైగా పని చేస్తున్న చంద్ర శేఖర్ భార్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. గన్నేరుపప్పు దంచుకుని తిన్న ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగామరణించారు.వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నివాసం ఉంటున్న చంద్ర శేఖర్ భార్య దివ్య మంగళవారం ఇంట్లో గన్నేరు పప్పు దంచి తిన్నడంతో ఆరోగ్యం విషమించింది.విషపూరితమైన గన్నేరు పప్పు తినడంతో తీవ్ర అస్వస్థకు గురైన దివ్యను కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స అందించి హైదరాబాద్‌కు తరలించారు.హైదరాబాద్‌లో అక్కడ చికిత్స జరుగుతున్న సమయంలో మరణించారు. దివ్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియరావల్సి ఉంది. చంద్రశేఖర్, దివ్య దంపతులకు ఇద్దరు అబ్బాయిలు సంతానం కాగా వీరు ఏడేళ్ల వయసు వరకు ఉంటుందిచిరు ప్రాయంలోనే తల్లిని కోల్పోయిన ఆ బిడ్డలను చూసి స్థానికులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా తోటి సిబ్బంది చంద్రశేఖర్ వద్దకు చేరుకొని ఆయనను పరామర్శిస్తున్నారు.

## తోఫా కానుక పంపిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**టీ మీడియా, మార్చి 18, పెబ్బేరు :** పెబ్బేరు మండలంలోని బున్యాది పురం గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ముస్లింసోదరులకు రంజాన్ తోఫాను కానుకగా అందించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, కంటెస్టెడ్ సర్పంచ్ వనం మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ కురుమన్న, మారమోని నాగన్న, వనం పెద్దదాసు ,వార్డ్ మెంబర్ బొగ్గుల భరత్, శ్యాంసుందర్ ,వీరపాగ రాముడు ,గుడిసె చందు ,గుంటి బాలరాజు ,గుమ్మడి అంజన్న , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తీర్చాలని కమిషనర్ కి వినతి



**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణములో మరి ముఖ్యంగా 19వార్డులో గత వారం రోజులుగా తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొన్నదని అధికారులను సంప్రదిస్తే కరెంట్ సమస్య,లీకేజీల సమస్య వల్ల ఆలస్యం జరుగుతుందని చెబుతున్నారని వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి మంచినీరు సక్రమంగా అందించాలని 19వార్డు కౌన్సిలర్ మురళీ సాగర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది,రంజాన్ పండుగలు ఒకేసారి రావడం జరుగుతుంది అని ఇటువంటి సమయములో మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

**-మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్**



**టీ మీడియా, మార్చి 18, టేక్మాల్ ప్రతినిధి:** భూభారతి ద్వారా 2026 ఫిబ్రవరి 28 వరకు రిజిస్ట్రేషన్ అయిన రైతులు కొత్తగా రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం రాంప్రసాద్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రాముల రైతులు దరఖాస్తు చేసుకోవడానికి రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్, బ్యాంకు పుస్తకము, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు. అదేవిధంగా ఎవరైనా రైతులు బ్యాంకు ఖాతాను మార్పు చేయదలచుకున్న సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదిం చాలన్నారు. గతంలో రైతు భరోసా పొందిన రైతు సోదరులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు.

## వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**టీ మీడియా, మార్చి 18, టేక్మాల్ ప్రతినిధి:**మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి ఏటా ధన్నారం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర కుస్తీ పోటీలు ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు మార్చి 19వ తేదీ గురువారం నుండి మార్చి 22వ తేదీ ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. చుట్టుపక్కల పెద్ద ఎత్తున గ్రామాల నుండి ప్రజలు తరలివస్తారు

మార్చి 19 గురువారం వేకువజామున 5:00 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5:00 గంటలకు బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది.మార్చి 20శుక్రవారం ఉదయం 11:05 గంటలకు గ్రామంలో ఉత్కంఠభరితమైన కుస్తీ పోటీలు ప్రారంభమవుతాయి. అనంతరం మధ్యాహ్నం 1:05 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

మార్చి 21 శనివారం సాయంత్రం భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.మార్చి 22 ఆదివారం ఉదయం పాసిబండ్ల ఊరేగింపు, సాయంత్రం 6:00 గంటలకు జాతర ముగింపు కార్యక్రమంతో ఉత్సవాలు పూర్తి అవుతాయి.

**కుస్తీ పోటీల ప్రత్యేకత:**

ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించే కుస్తీ పోటీల్లో విజేతలకు 5 తులాల వెండి ఖడియం బహుమతిగా అందజేయబడుతుంది. ఈ పోటీల్లో అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమని కమిటీ పేర్కొంది. గమనికగా, ఈ కుస్తీ పోటీల్లో ధన్నారం గ్రామస్తులు పాల్గొనకూడదని నిబంధన విధించారు.ఈ ఆధ్యాత్మిక , సాంస్కృతిక వేడుకలకు భక్తులందరూ తరలివచ్చి, తను మన ధన రూపంలో సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ , గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## నేటి నుంచి నల్ల పోచమ్మ దుర్గమ్మ జాతర



**టీ మీడియా, మార్చి 18, టేక్మాల్ ప్రతినిధి:**టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే నల్ల పోచమ్మ దుర్గమ్మ గ్రామ దేవతల జాతర మహోత్సవాలను అనవయతిగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈరోజు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతామూర్తుల దేవాలయాల చుట్టూ డప్పు చప్పులతో చిందుల గురువారం నాడు విన్యాసాలతో బండ్లు తిరుగుతాయి. రెండవ రోజు ఉదయం బోనాలు 8.00గంటల నుండి 11:00వరకు మధ్యాహ్నం 12:00గంటలకు నుండి కుస్తీ పోటీలు జరుగుతుంది.కుల మతాలకు అతీతంగా అంగరంగ వైభవంగా మట్టి కుండలతో బోనాలు కుదించి నైవేద్యాన్ని అందులో పెట్టి గ్రామ పురవీధుల గుండా గ్రామదేవతలకు అనంతరం గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పాలకవర్గం సభ్యులు తెలిపారు.

# ఉగాది కానుక - 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**టి మీడియా, మార్చి 18, మంగళగిరి :** దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుక ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో వీరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 12.76 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

**బస్సులో ప్రయాణించిన నేతలు**

దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. ఉగాది కానుకగా ఆర్టీసీ బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని మంగళగిరి బస్టాండ్‌లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్?లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంగళగిరి నుంచి ఉండవల్లి వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్?లు ప్రయాణించారు. బస్సులో వెళ్తూ ప్రజలకు అభివాదం చేశారు.

**మొత్తం 12.76 లక్షల మందికి లబ్ధి**

దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా 11.16 లక్షల మంది దివ్యాంగులు ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం ద్వారా మొత్తం 12.76 లక్షల మందికి దివ్యాంగులు, వారి సహాయకులకు లబ్ధి చేకూరనుంది. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టికెట్ రాయితీ ఇవ్వనుంది. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుంది. దీని అమలు కోసం ఏడాదికి రూ. 207 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించనుంది. ప్రయాణం అనంతరం దివ్యాంగులకు తన నివాసంలో సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

**దివ్యాంగులతో కలిసి భోజనం**

సీఎం కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. కేవలం 21 నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి ప్రయాణించటం తనకు సంతృప్తిని ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు.

**దివ్యాంగులకు అండగా ఉంటామన్న సీఎం**

దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లని సీఎం చంద్రబాబు కొనియడారు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని వివరించారు. ట్రైసైకిళ్లతో పాటు తమ ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లు అందించామని చంద్రబాబు తెలిపారు. దివ్యాంగులకు పింఛను కింద రూ. 6,000 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తేల్చి చెప్పారు. గతంలో రూ. 500 ఉండే దివ్యాంగుల పెన్షన్?ను ప్రస్తుతం రూ. 6,000 పెంచి ఇస్తున్నామని గుర్తు చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10,000, మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 ఇస్తున్నామని సీఎం వివరించారు.

**ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు**

ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని సీఎం వివరించారు. దీని ద్వారా నెలకు రూ. 2,000 వరకు అందరికీ ఆదా అయ్యే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత బాగా జరుపుకోవాలని సీఎం సూచించారు. అంతేకాకుండా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.

**దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకే**

అంతేకాకుండా ఎంత ఖర్చు చేస్తున్నామన్నది ముఖ్యం కాదని, దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడాలనే కూటమి పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ రూ. 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని తెలిపారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందించారు.

**ఏపీవ్యాప్తంగానూ ప్రారంభం**

స్త్రీశక్తి బస్సుల్లో దివ్యాంగులు ప్రయాణించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఇప్పటికే స్త్రీ శక్తి ద్వారా రూ. 52 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణాలు చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ శక్తి కార్యక్రమాన్ని పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రాంతాల్లో ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యేలు ప్రయాణం చేశారు.

# రూ.1000 ఈపీఎఫ్ పెన్షన్ ఒక జోక్

**-మోదీ సర్కార్?పై కాంగ్రెస్ ఫైర్**



**టి మీడియా, మార్చి 18, ఢిల్లీ బ్యూరో :** ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) కనీస పెన్షన్ ఇప్పటికీ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేసింది. పెరిగిన ధరల దృష్ట్యా ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదని, దీన్ని గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని ఓ పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 12 ఏళ్ల మోదీ పాలనలో చాలా సామాజిక భద్రతా పథకాలను క్రమంగా బలహీనపర్చడం లేదా ఉద్దేశపూర్వకంగా విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతున్నా, ఈపీఎఫ్ కనీస పెన్షన్‌ను ఇప్పటిదాకా అస్సలు పెంచలేదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా హిందీలో ట్వీట్ చేశారు.

**భారీ ద్రవ్యోల్బణంలో, అతి తక్కువ పెన్షన్**

"ఎంప్లాయీస్ పెన్షన్ స్కీం – 1995 ప్రకారం ఇప్పుడున్న కనీస నెలవారీ పెన్షన్ రూ.1000పై వెంటనే సమీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ నేటి అవసరాలను తీర్చలేదని కమిటీ నివేదించింది. నేటి జీవన వ్యయాలకు తగిన విధంగా, పెన్షనర్ల గౌరవప్రదమైన జీవితానికి ఉపయోగపడే స్థాయికి కనీస పెన్షన్‌ను పెంచాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. కనీస పెన్షన్ ఇంత తక్కువగా ఉండటం వృద్ధులు, ఆర్థికంగా బలహీనులైన పెన్షనర్లను నేరుగా ప్రభావితం చేసింది. కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఇప్పుడు ద్రవ్యోల్బణం తీవ్రస్థాయిలకు పెరిగిపోయింది. ఆరోగ్యసంరక్షణ వ్యయాలు కూడా చుక్కలను అంటాయి. నిత్యావసరాల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిది" అని ట్వీట్‌లో జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**ఈ నివేదికతోనైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి**

"ఈపీఎఫ్ కనీస పెన్షన్ అంశం అనేది సామాజిక భద్రత, కోట్లాది మంది రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగుల గౌరవప్రదమైన జీవితాలతో ముడిపడినది. కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక బీజేపీ లోక్‌సభ ఎంపీ సారథ్యంలో ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రూపొందించిన ఈ నివేదిక ఆధారంగానైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి. ఇప్పటికైనా సర్కారు మేల్కొనాలి. కనీస పెన్షన్ పెంపు దిశగా అడుగులు వేయాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

**కార్మిక సంఘాల డిమాండ్**

పార్లమెంటరీ కమిటీ అధ్యయనం కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గ్రాంట్ల డిమాండ్లపై 15వ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి అందించింది. ప్రస్తుతం రూ.1000గా ఉన్న ఈపీఎఫ్ కనీస పెన్షన్‌పై వెంటనే సమీక్ష నిర్వహించాలని సర్కారుకు సిఫారసు చేసింది. ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈమేరకు డిమాండ్‌తో మార్చి 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు నిరసన తెలిపాయి. ఏళ్లు గడిచినా, జీవన వ్యయాలు, నిత్యావసరాల ధరలు భారీగా పెరిగినా కనీస పెన్షన్‌ను అందుకు అనుగుణంగా పెంచకపోవడాన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయి. దీనిపై ఈ సంఘాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పెద్దసంఖ్యలో వినతిపత్రాలను సమర్పించాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వృద్ధులు, నిరుపేద వర్గాల పెన్షనర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను పెంచాలని కోరాయి. ఇదే అంశంపై కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తన వాదనను వినిపించింది. ప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న సభ్యులందరికీ 1.16 శాతం చొప్పున కంట్రిబ్యూషన్‌ను అందిస్తున్నామని కార్మిక శాఖ తెలిపింది. దీంతోపాటు ప్రతినెలా రూ.1000 కనీస పెన్షన్ చెల్లింపునకు నిధులనూ ప్రభుత్వమే సమకూరుస్తోందని పేర్కొంది. అయినప్పటికీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం పక్షానే పార్లమెంటరీ కమిటీ సిఫారసులు చేసింది.

## ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే ఇవ్వాలి

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన**



**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్ బ్యూరో :** మద్ధతు ధర లేక మొక్కజొన్న రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్? ఎమ్మెల్యే హరీశ్?రావు తెలిపారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరుతూ గన్?పార్క్ వద్ద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిరసన తెలియజేశారు. మక్కలను మద్ధతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేశారని, మద్ధతు ధర రూ.2400తో పాటు బోనస్ రూ.500 ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పంటల బీమా వెంటనే అమలు చేయాలని కోరారు.

**ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే చెల్లించాలి**

**రైతులకు** ప్రభుత్వం ఇన్?పుట్? సబ్సిడీ వెంటనే చెల్లించాలని హరీశ్?రావు డిమాండ్ చేశారు. అనంతరం మొక్కజొన్న పొత్తులతో నిరసన తెలుపుతూ బస్తాలు తలపై పెట్టుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన తెలిపారు. అసంబ్లీకి మొక్కజొన్న కంకులు తీసుకెళ్లగా వాటిని మార్షల్స్ లాక్కోవడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అంటూ ప్లకార్డుల ప్రదర్శనలు చేశారు. ఈ ప్రభుత్వం మొక్కజొన్న రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపిస్తోందని హరీశ్?రావు అన్నారు. పంట వచ్చి 15 రోజులైనా ఇంకా ఎందుకు కొనుగోలు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. వడగళ్ల వాన పడి పెద్ద ఎత్తున మొక్కజొన్న, మామిడి పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటివరకు పంటల బీమా అమలు ఊసే లేదన్నారు.

## వచ్చే ఏడాది జూన్ నాటికిహ్యామ్ రోడ్లు

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్ :** 2028 జూన్ నాటికి దేశంలో తెలంగాణ మోడల్‌గా నిలిచేలా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) పద్ధతిలో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు రూ.30 వేల కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. సుమారు రూ.17 వేల కోట్ల విలువైన రోడ్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఏప్రిల్ 10 నాటికి అగ్రిమెంట్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో హ్యామ్ రోడ్లు పూర్తి చేస్తామన్నారు. రహదారులు రాష్ట్ర అభివృద్ధికి సూచికలన్న మంత్రి వెంకటరెడ్డి, పేదల ఇంటి ముందు రోడ్డు ఉంటేనే నిజమైన డెవలప్‌మెంట్ అన్నారు.

**ముందే ఆరోపణలు తగదు**

అసెంబ్లీలో జనగామ నియోజకవర్గంలో రోడ్లపై ఎమ్మెల్యేలు హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, పాల్వాయి హరీశ్? బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు హ్యామ్ రోడ్ల నిర్మాణం జరగుతుందని, ఇంకా టెండర్లు కూడా తెరవక ముందే బీఆర్?ఎస్ సభ్యుడు హరీశ్? రావు ఆరోపణలు మొదలు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా గత ప్రభుత్వ పెద్దలు సుమారు రూ.4,600 కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారని మండిపడ్డారు.

## రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదు

నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్? హరివంశ్?కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ సమయాల్లో కూడా హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అంశాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు.
హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలో గడిపిన సీనియర్ నాయకులు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సభలో హాస్యం, వ్యంగ్యానికి చాలా అవకాశం ఉందని మనం అప్పుడప్పుడు వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో బహుశా అది క్రమంగా తగ్గుతోంది. కానీ మన అఠవాలే మాత్రం ఆ విషయంలో ఎప్పటికీ ఎవర్‌గ్రీన్?గా నిలుస్తారు. ఆయన వ్యంగ్యం, హాస్యాన్ని అందిస్తూనే ఉంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో పనిచేసిన అరుదైన ఘనత సొంతం'
పదవీ విరమణ చేస్తున్న కొందరు సభ్యులు పాత, కొత్త పార్లమెంట్ భవనాలు రెండింటిలోనూ పనిచేసిన అరుదైన ఘనతను సాధించారని మోదీ అన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం అమూల్యమైన అవకాశమని చెప్పారు.

**ప్రేమ మాతో పెళ్లి మోదీతో**

మరోవైపు రాజ్యసభలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోకుండా, పదవీ విరమణ చేయకుండా ఉంటారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నాకు దేవెగౌడ 54 ఏళ్ల ముందు నుంచి తెలుసు. నేను ఆయనతో చాలా కాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు." అంటూ చమత్కరించారు.

**26 స్థానాలు ఏకగ్రీవం**

కాగా, ఇటీవలె 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన స్థానాలుకు పోలింగ్ నిర్వహించింది. ఇందులో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్?, చీఫ్ ఉపేంద్ర కుష్వాహ్ సహా పలువురు గెలిచారు. అటు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆర్పీఐ (ఏ) అధినేత రాందాస్ అఠావలె, అన్నాడీఎంకే నాయకుడు తంబిదురై, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ, బీజేపీ సీనియర్ నాయకుడు వినోద్ తావ్డే, తృణమూల్ నేత బాబుల్ సుప్రియో తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. రెండు అంతస్తులు పూర్తిగా ఖాళీ చేయించామని, మరో అంతస్తును ఇంకా తనిఖీ చేస్తున్నామని చెప్పారు. ప్రమాదం సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.


**దర్యాప్తునకు కమిటీ ఏర్పాటు**

ఇదిలా ఉండగా, ఘటనా స్థలాన్ని రాష్ట్ర మంత్రి కైలాశ్ విజయవర్గియా సందర్శించారు. అక్కడి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. సహాయక చర్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది చాలా బాధకరమైన, ఆందోళనకరమై ఘటన అని అన్నారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాల యుగం కాగా, ఈవీ ఛార్జింగ్ పాయింట్ వద్ద మంటలు చెలరేగడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి ఒక ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని (రాఉా) రూపొందించేందుకు వీలుగా, ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని మేము జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ (సీపీ)ని కోరామమని తెలిపారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**టీ మీడియా,మార్చి18,ఖమ్మం** :తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ ఉగాది సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని సరికొత్త ఆశయాలు, లక్ష్యాలతో ప్రారంభించి విజయాలను సాధించాలని తెలిపారు. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనిషి జీవితంలోని సుఖదుఃఖలు, విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం మనలో పెంపొందాలని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో ఆనందం, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగి, సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.





## కబడ్డీ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 18, చిన్నంబావి:**వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకుని తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలానికి వచ్చిన ఆయనకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు, మండల నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తరువాత టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. విఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాస్‌బండ పగిలింది

**గిగ్‌వర్కర్లను రోడ్డున పడేసింది**

**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్ బ్యూరో** : పశ్చిమాశియాల యుద్ధ ప్రభావం వల్ల ప్లాట్‌ఫాం, గిగ్‌వర్కర్లకు కష్టాలు మొదలయ్యాయి. ఇలా చిన్నహోటళ్లు, క్లౌడ్ కిచెన్‌లు మూతపడటంతో ఆహార సరఫరాపై ఆధారపడి ఉపాధి పొందుతున్న కార్మికులకు ఇచ్చే డెలివరీలు తగ్గిపోయాయి. దీంతో వారం రోజులుగా గిగ్‌వర్కర్ల ఆదాయం దాదాపుగా 30 శాతం తగ్గిపోయిందని అంచనా. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 4.2 లక్షల మంది గిగ్‌వర్కర్లుగా పని చేస్తున్నారు. అయితే వీరిలో సగానికి పైగా రవాణా, ఆహార పంపిణీ రంగాల్లోనే ఉండటం విశేషం.

**గిగ్‌వర్కర్లలకు తగ్గిన ఆర్డర్లు ప్రత్యామ్నాయంగా**

ఎల్పీజీ గ్యాస్ కొరత వల్ల చిరుతిళ్ల వ్యాపారులు తగ్గిపోయాయి. వీరికి ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్? కోసం ఎక్కువ ఆర్డర్లు వచ్చేవి. కాని ఇప్పుడు సిలిండర్లు లేక చిన్న టిఫిన్ సెంటర్లు మూతపడుతున్నాయి. ఇక కట్టెల పొయ్యి వైపు వెళ్తే వీటిని నిర్వహించలేకపోవడంతో సిలిండర్లను బ్లాక్‌లో రూ.4-5 వేలకు అమ్ముతున్నారని ఆ ధరతో తీసుకుంటే గిట్టుబాటు కావట్లేదని నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు పెద్ద పెద్ద హోటళ్లన్నీ కట్టెల పొయ్యిలను వాడుతున్నా ఆ డిమాండ్‌కి సరఫరా ఉండటం లేదు. అంతేకాకుండా డెలివరీ కార్మికులకు వారం రోజుల క్రితం రోజుకి 30 డెలివరీలు ఇస్తే ఇప్పుడు 4-5 మాత్రమే ఇస్తున్నారు. ఫుడ్ డెలివరీ వర్కర్లకు రోజువారీ ఆర్డర్లు తగ్గడంతో ప్రత్యామ్నాయంగా బైక్? రైడర్లుగా సేవలందిస్తున్నారని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి.

**టిఫిన్ సెంటర్స్, టీ స్టాళ్లు మూత**

రాష్ట్రంలో ఇలా ఒకటి, రెండు కాదు. హోటళ్లు, టిఫిన్ సెంటర్స్, టీ స్టాళ్లు కూడా మూత పడ్డాయి. దీంతో వీటిపై ఆధారపడిన వేల మంది ఉపాధికి దెబ్బపడింది. ఉదయం, సాయంత్రం టిఫిన్ బండ్లు, హోటళ్లు ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహణ చేపడతారు. నగరంలో అయితే ఉద్యోగ, వ్యాపారాల కోసమంటూ పట్టణాలకు వందలమంది వచ్చి వెళ్తుంటారు. ఇలా వచ్చిన వారంతా ఉదయం టిఫిన్?, మధ్యాహ్నం భోజనం చేస్తారు. ఇక నగరంలో ఉండేవారైతే కొంతమంది ఈ హోటళ్లు, టిఫిన్ కేంద్రాల పైనే ఆధారపడుతుంటారు.ఎల్పీజీ కొరతతో ఉపాధి కష్టాలు ఎదుర్కొంటున్న గిగ్‌వర్కర్లను ఆదుకునేందుకు సర్కార్ తొందరగా నిర్ణయం తీసుకోవాలి. ఈ కొరత సమస్య వల్ల పొరుగు రాష్ట్రాల తరహాలో గిగ్ వర్కర్లు, ఇతర కార్మిక యూనియన్లతో సమావేశాలు నిర్వహించాలి. సీఎన్‌జీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఫాట్‌ఫాం కంపెనీలు ప్రతి కి.మీ.కు కనీస ఛార్జి రూ.21గా నిర్ణయించాలి" - షేక్ సలావుద్దీన్, తెలంగాణ గిగ్ ప్లాట్‌ఫాం వర్కర్ల సంఘం అధ్యక్షుడు

**ఒక్కొక్కటిగా మూసివేత**

**ఎల్పీజీ** గ్యాస్ సరఫరా తగ్గడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వాణిజ్య సిలిండర్ల కొరతతో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్స్, టిఫిన్ సెంటర్స్ , టీస్టాళ్లు ఒక్కొక్కటిగా మూత పడుతున్నాయి. దీన్నే ఛాన్స్?గా తీసుకుని దళారులు గ్యాస్ డెలివరీ ఏజెంట్లు వినియోగదారుల నుంచి పెద్దమొత్తంలో సొమ్మును వసూళ్లు చేస్తున్నారు. ఇప్పటివరకు నిర్ణీత రేట్ల కన్నా కనీసం 20 శాతం అధికంగా తీసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం సిలిండర్? ధర రూ.975గా ఉంటే అదే బ్లాక్?లో అయితే రూ.3 వేల వరకు దండుకుంటున్నారు.

**కట్టెల పొయ్యిపై వంట**

ఈ నిర్వాహకులకు కమర్షియల్? గ్యాస్ దొరకకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారుల దాడులు చేపట్టగా మరోవైపు వాణిజ్య గ్యాస్ సరఫరాను కట్టుదిట్టం చేశారు. ఇంతకు ముందు వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడే దొరికిన గ్యాస్? ఇప్పుడు బుకింగ్? చేస్తేనే పంపిణీ చేస్తామనడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే కొందరు కట్టెలతో వంటల తయారీ చేస్తున్నారు.






## కాలువలోకి దూసుకెళ్లిన కారు

**టీ మీడియా ,మార్చి 18 ,పెబ్బేరు :**పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామానికి దగ్గరలో రహదారి పక్కన ఉన్న కాలువలో అదుపు తప్పి పడి పోయింది మహబూబ్ నగర్ కు చెందిన షకీల్ అనే వ్యక్తి సుగూరు గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది దగ్గరలో ఉన్న స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కారు అద్దాలుపగులగొట్టి లోపల ఉన్న షకీల్ ను బయటకు తీసుకొని వచ్చారు అతనికి చిన్న చిన్న అయ్యాయి స్థానికులు పెద్ద గాయాలు ఏమి కాలేదని అన్నారు షకీల్ సమయానికి నన్ను కాపాడినందుకు స్థానికులకు రుణపడి ఉంటానని అన్నారు.



## మహిళాలు అన్ని రంగాలలో రాణించాలి

**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :** పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తి ఎన్ ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపును ఘనంగా ముగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డాక్టర్ బి. ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్ ఏడు రోజులలో చేసిన కార్యక్రమాల్ని ప్రిన్సిపల్ కి వివరించారు. తదనంతరం ప్రిన్సిపల్ విద్యార్థులందరినీ అభినందించారు. వారు మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో రాణించాలి అని, సమాజంతో మమేకం అయినప్పుడే ఎంతో అవగాహన కలుగుతుంది అని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులకు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి సన్మానం

**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి ఎం మల్లికార్జున ఉద్యోగ బదిలీ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్,ఎడవల్లి వీరప్ప, గౌరగల్ల వెంకటేష్,మాదారి భోజరాజు, చిన్నమ్మ తామస్ పాల్గొని
ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున మహబూబ్నగర్ జిల్లాకు ప్రమోషన్ పై బదిలీ కావడం తో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్స్ మల్లికార్జున కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సి రాజుద్దీన్, డి ఎస్ డి ఓ రాంజీరావు, ఏ ఎస్ డబ్ల్యూ మల్లేష్, హాస్టల్ వార్డెన్ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ కా తోఫా పంపిణీ

**టీ మీడియా మార్చి 18, టేక్మాల్ ప్రతినిధి:**పేద ప్రజలకు సేవ చేయడానికి తాను అదృష్టంగా భావిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ మజార్ పేర్కొన్నారు . బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్ తోఫా కా కిట్లను పంపించేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కార్యక్రమంలో షేక్ మజార్ పాల్గొని మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులకు అండగా నిలవాలని ఆ ఉద్దేశంతో మంత్రి గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ .కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ .ప్రముఖ నాయకులు సాగర్ మాణి కిషన్ సజ్జత్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి దామోదర రాజనర్సింహ మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజ్యాలు పోయినా రాచరిక పోకడలు పోలేదు



**- సీఎం రేవంత్ రెడ్డి**
**-ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీఆర్ఎస్**

**టి మీడియా, మార్చి 18, హైదరాబాద్ బ్యూరో :** రాజులు పోయినా, రాజ్యాలు పోయినా రాచరిక పోకడలు పోలేదని బీఆర్?ఎస్? పార్టీ తీరుపై సీఎం రేవంత్? రెడ్డి వ్యంగ్యాస్త్రాలతో మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నానని, కానీ వారు నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆక్షేపించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చపై ఆయన అసెంబ్లీలో సమాధానమిచ్చారు.విపక్ష నేత సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి, అధికారం పీకేసినా అదే అహంకారంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన గవర్నర్‌ను కలవడానికి ప్రతిపక్ష నేత కేసీఆర్? వస్తారనుకున్నామని, రాకపోగా సభ సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి పూర్తి విరుద్ధం అని అసహనం వ్యక్తం చేశారు.

**ముంచుకొస్తున్న ఏఐ సంక్షోభం**

ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టామని తెలిపారు.ఎవరు కలిసివచ్చినా రాకపోయినా సరే : ప్రభుత్వం చేపట్టిన ఏ ప్రణాళికలోనైనా రాజకీయం, స్వార్థం, అధికారం కోల్పోయామనే బాధనే విపక్షాల మాటల్లో కనిపిస్తోందని ఆరోపించారు. ఎవరు కలిసి వచ్చినా.. రాకపోయినా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047లో తెలంగాణను మూడు భాగాలుగా విభజించామని తెలిపారు. ప్రస్తుతం పెట్టుబడిదారులు ఎక్కువగా హైదరాబాద్ వైపు చూస్తున్నారని, అందుకు తగ్గట్టుగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించినట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారు.హైదరాబాద్ అర్బన్ ప్రాంతం క్యూర్‌ను ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై నగరాల్లోని పరిస్థితులు మనకు కనువిప్పు కావాలన్నారు. ముందుచూపులో భాగంగానే హైదరాబాద్‌లో చెరువులను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. చెరువులను కబ్జాల చెర నుంచి విడిపించి పునరుజ్జీవనం చేస్తున్నామని, బతుకమ్మకుంట, నల్లచెరువు, బుమ్‌రుఖ్‌ఉద్దౌలా చెరువులను పునరుద్ధరించామని ప్రకటించారు.మీ కార్యాచరణనే అమలు చేస్తున్నాం : హైదరాబాద్‌లో నాలాలపై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని గతంలో కేసీఆర్ ప్రకటించారని ముఖ్యమంత్రి తెలిపారు. నాలాలపై నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చాలని గతంలో కేటీఆర్ ఆదేశాలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కార్యాచరణనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. గతంలో వాళ్లు చెప్పిన మాటలనే ఇవాళ తప్పుపడుతూ దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.బీజేపీ నేతలు సబర్మతి, గంగానది, యమున ప్రాజెక్టులను సమర్థించి మూసీ ప్రాజెక్టును ఎందుకు తప్పుపడుతున్నారని సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ముంపు, కాలుష్యం సమస్యను పరిష్కరించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. అందులో భాగంగానే భారీ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

## త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక సమీక్ష

**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :** వేసవిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని తాగునీటి సరఫరాపై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాగునీటికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టుల నుంచి సరఫరా అయ్యేనీటివినియోగంపైవివరాలుతెలుసుకున్నారు. పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు ఆయన గుర్తించారు.రామన్పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పుడు సమస్యలనప్పుడే పరిష్కరించాలని సూచించారు.విద్యుత్ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఈ తిరుపతయ్య కి మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ కి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు.నల్లాలకు ఆఫ్ ఆన్ నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృధా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు.దాదాపు 200 బోర్లు ఉన్నాయని అందులో కొన్నిట్లలో మోటర్లు లేక నిరుపయోగ ఉన్నాయని ప్రతి బోర్డు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.వారం రోజుల్లో తాగునీటి సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## హలీం హౌజ్ లో నిరంజనుడి సందడి

**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :** హలీం హౌజ్ యాజమానుల ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించి ఉత్సాహంగా, ఆహ్లాద వాతావరణములో కొద్దిసేపు సందడి చేశారు.అక్కడికి హలీం రుచి చూడడానికి వచ్చిన వినియోగదారులను ఆత్మీయంగా పలకరించి హలీం ప్రత్యేకతను వివరిస్తూ నిర్వాహకులు నాణ్యభంతమైన,రుచికరమైన,శుచి,శుభ్రత ఉన్న హలీం అందిస్తున్నారా అని ఆరా తీశారు.వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హలీం హౌజ్ లను కలియతిరిగి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందస్తు రంజాన్ వేడుకలు ప్రారంభించారు. వాకిట.శ్రీధర్, నందిమల్ల అశోక్,శ్రీకర్ గౌడ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల. రాము,సమద్,గులాం ఖాదర్ ఖాన్,జహంగీర్, ఇమ్రాన్, ఆరీఫ్,ఏ. కే.పాషా, ఫజల్,అసద్, ముద్దు సార్,తదితరులు ఉన్నారు.



## సామాజిక న్యాయం దిశగాక అడుగులు

**నవచైతన్య సొసైటీ అధ్యక్షులు భాస్కర్**

**టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :**సామాజిక విప్లవానికి మార్గదర్శకులు మహాత్మ జ్యోతిరావు పూలే, మహిళా విద్యా ప్రేరకురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ సొసైటీ అధ్యక్షులు పానుగంటి భాస్కర్, అంబేద్కర్ నవ చైతన్య సొసైటీవైస్ ప్రెసిడెంట్ గొర్ల చంద్రకాంత్, జనరల్ సెక్రెటరీ కృష్ణ,ట్రెజరర్ పుల్లయ్య, సలహా దారులు బాలయ్య, వార్డు మెంబర్ అశోక్వాకిటి మహేష్, గౌరవాధ్యక్షులు వాకిటి నిలేందర్, భగవంతు యాదవ్, వాకిటి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి చెంచేటి మహేష్, మనగల రాజశేఖర్ కోశాధికారులు వాకిటి నరేష్, మా దగ్గర చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు మేడముని కుమార్, పల్లెముని మల్లేష్ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు, సమానత్వం, గౌరవం తీసుకువచ్చిన పూలే దంపతుల ఆశయాలు నేటికీ అత్యంత ప్రాసంగికం. వారి స్ఫూర్తితోనే సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.పూలే దంపతుల ఆలోచనలను గ్రామ స్థాయిలో బలంగా తీసుకెళ్లడం తమ బాధ్యత అని, ఈ విగ్రహాలు కేవలం శిల్పాలు కాకుండా సామాజిక చైతన్యానికి చిహ్నాలుగా నిలవనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, పూలే దంపతుల ఆశయాలను అమలు చేయడంలో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.